


# ముల్లు తీసిన ముల్లు

జోస్యుల విద్యాసాగర్

మా ఊరు ఆడిపత్రికి ఈ మధ్య వెళ్లక చాలా రోజు లయింది. అమ్మా నాన్నా ఉన్నప్పుడు నెల కో మారన్నా తప్పకుండా వెళ్లేవాడిని. అమ్మ పోయి సంవత్సరం దాటిపోయింది. నాన్న ఒక్కడూ ఆ ఊళ్లో బిక్కు బిక్కు మంటూ ఉండలేక నా దగ్గరకే వచ్చేశాడు దాంతో 'ఏం పోవాల్లే... ఎవరున్నారులే!' అన్న అలసత్వం అంతరాంతరాల్లో వచ్చేసింది. పోలేదు. అయినా ఈసారి మాత్రం తప్పలేదు. మొన్న వర్ష వర్షాలకు మా ఇంటి వసారా ముందు భాగం హఠాత్తుగా కూలిపోయిందనీ... ఇంట్లోకి వెళ్లటానికే కష్టంగా ఉందనీ... అద్దె కున్న వాళ్లు వదలిపెట్టి వెళ్లిపోయేరని, పూర్తిగా పాడయి పోకముందే వచ్చి మరమ్మతులు చేసుకోపోతే కష్టమనీ మా ఇంటిని చూచుకుంటూ మా ఇంటి పక్కనే ఉన్న మా కేమీ కాని, మావాడు మహబూబ్ వ్రాస్తే.. తప్పదు కనుకనూ... 'పోయి రారా! మరమ్మతు ఎప్పటి కప్పుడు చేయిస్తుంటేనేరా పళ్లయినా ఇల్లయినా' అంటూ నాన్న మరీ మరీ చెప్పటంతోనూ పోక తప్పలేదు నాకు.

## బాలీవుడ్ బాణీ



### ఖల్‌నాయికా రేఖ !

ప్రేమ, పెళ్లి రెండూ పాపం రేఖ జీవితాన్ని సమూలంగా మార్చేశాయి. ఇప్పటివరకు నాయికగా మాత్రమే నటించిన రేఖ తన చేదు అనుభవాల ఫలితం వల్ల కాబోలు 'ఖల్‌నాయికా' టైప్ పాత్రలు ఒప్పుకుంటోంది. వచ్చే అక్టోబర్ ఐదవ తేదీకి రేఖ నలభై ఏళ్లు పూర్తి చేసుకుని నలభై ఒకటో సంవత్సరంలోకి అడుగు పెడుతుంది. రాహుల్ రావైల్ తాజాగా నిర్మిస్తున్న ఒక చిత్రంలో ప్రతి నాయిక పాత్ర పోషించిన రేఖ, ఉమేశ్ మెహ్రా నిర్మిస్తున్న 'ఖిలాడి యోంకా ఖిలాడీ' చిత్రంలో కూడా నెగిటివ్ పాత్రలో కనిపిస్తుంది. ఇక నుంచి ఆమెను ముద్దుగా 'ఆడ షారూఖ్' అని పిలుచుకోవచ్చునంటారా?

మసూద్ అన్సారి

---

తాడిపత్రిలో ఎప్పుడూ హొటల్లో దిగి యెరుగను. ఈసారి తప్పనిసరి అవటంతో 'అన్నపూర్ణ'లో దిగి, కాలకృత్యాలు తీర్చుకుని దగ్గర్లోనే గాజుల కిష్టప్ప వీథిలో ఉన్న మా ఇంటిని చూట్టానికి వెళ్లాను.

'ఆ... రావ్వ రా! ఎప్పుడొస్తిరీ...?' అంది మహబూబ్ భార్య నన్ను చూచీ చూడగానే ఆప్యాయత కురిపించుతూ. అవటానికి ఆమె ముస్లిమే అయినా, సాధారణంగా ఆ మతస్థుల కున్న ఘోషా లేదు ఆమెకి. పైగా నన్ను ఆమె చిన్నప్పటి నుంచి ఎరుగును కూడా. పేరు వింటే తప్ప, లేక ఎవరైనా జెబితే తప్ప, ఆమెని చూచి ఆమె ఫలానా అని కనుక్కోలేరు. కాళ్లకు మెట్టెలు...., మెళ్లో నల్లపూసల తాడు... ఆ కట్టు, అంతా మనలాగే కాకపోతే... బొట్టే! బొట్టే లేదు. పసిమి రంగున్న ఆమె నుదుట కాసంత బొట్టుంటే లక్ష్మికళ ఉట్టిపడేది అనుకున్నా.

'పొద్దున్నే...' అన్నా జవాబుగా ఆమెకి.

'పొద్దు న్ననగా వస్తే ఇప్పు డా కనిపించేదీ?' అందామె నిష్టూరంగా.

'హొటలుకు పోయి...'

'ఏమన్నా! ఇం తిల్లు పెట్టుకుని ఈడ, ఆడికి హొటల్కాడే పోల్నా...?''

ఆమె ఆ మాట ఎంత అభిమానంగా అందో తెలిసిపోతూంది. కాకపోతే ఆమె అన్న ఆ ఇంతిల్లు ఎంతనీ? ఒక్కక్షణం. ఆ దాన్లోనే ఓ పక్క మేత మేస్తూ మేక... బుట్ట కింద కోడిపిల్లలు...! అప్పు డనిపించింది. ఉండాల్సింది ఇల్లు వెడల్పు కాదని. గుండె అనీ. ఆమె కదుందనీ.

'ఏమ్మా అంత బాన్నారా? రజీ.. ఫాజీ..'

'ఫాజీ బడికి పోయింది.' అంతే రజియా విషయం చెప్పలే దామె.

'మాబూ ఏడీ?'

చిన్నప్పటి నుంచీ నే నంతే. మహబూబ్ అని పూర్తి పేరుని పల్కలేక 'మాబూ' అంటూ పిలిచేవాడిని. ఆ తరువాత అదే అలవాటయిపోయింది.

'అయ్యా...!' అంటూ దగ్గరకు వచ్చిన మేకను ఆప్యాయంగా నిమురుతూ - అదే.. నీవు ఎప్పుడొస్తావో అసలు వస్తావో, రావో తెలీకపాయె. చిన్నసామి రాక్పోతే ఏం? ఆ మట్టి మశానం అడ అట్లా పడుండాల్సిందేనా ఏందీ? అంటా. ఆ బేల్దారీ లెంబడీతా బడి ఆ మన్నుని మొత్తం బండ్ల కెత్తించి నుబ్రం చేయించె మొన్నటిదాంక. ఆ పనంతా అయిపాయె. మిద్దెకి పడిన ఆ బొక్కని ఏం జేయాల ఎట్ల జేయాల అని అది కనుక్కునే తాన్కే... అదే మన ఎర్రిడు బేల్దారీ లేడు ఆయప్పయింటికి పాయె..'

ఎవరికి ఎవరూ ఏమీ కాని ఈ రోజుల్లో ఇట్లా తనంతకు తాను పరాయి వాళ్ల పనులు నెత్తిన వేసుకుని చేసేవాళ్లు ఎవరూ? కష్టపడే వాళ్లెవరూ?

''అట్లానా? అరెరెర్రే! అయితే మాబూకు నేను శానా పెద్ద పనే...'

'నర్లె... ఇదొక పెద్ద పనా? ఉండు కాఫీ తీస్కొస్తా'

'బూమ్మా! వద్దు. ఇప్పు డొద్దు' అన్నా నామెని వారిస్తూ.

'తెలును నప్పా నాకు తెల్సు. మీరు మా ఇంట్లో తాగరని.' వ్యంగ్యంగా కాదు. మామూలుగానే అంది ఆమె.

'ఆహా! అదేం కాదు. బూమ్మా!' అన్నా న్ననుగుతూ.

'ఎందుక్కాదులే. నందె వార్సుకోంది మీ రేందీ తాగరు. అది నాకు తెలీదా? అయినా నే నెట్లా ఇస్తా మీ రెట్లా తాగుతార్లే.. కానీ...'

ఆ మాటా ఈ మాటా మాట్లాడి.. వచ్చింది ఇంటి రిపేరి పని కోసం కనుకను, ఆమెతో పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ కూచుంటే పని కాదు కనుకనూ వెళ్లివస్తానని లేచాను.

'వస్తావా మళ్లా..? లేక అట్లనేనా?' అ మాటంటున్నప్పుడు ఆమె గొంతుకలో ఏదో జీర.. అపశ్రుతి వినిపించి నట్లయింది నాకు. ఆమె కేసి అదోలా చూచి -

'ఇంకేం పనుందమ్మా!చేయవలసిన పన్లన్నీ మాబూనే ముందుకు పడి చేయించె. దుడ్డు నర్దడమే! ఏం బూమ్మా ఏమన్నా పనుందా!''

'పోయేప్పుడు ఒకసారి రాగూడదా? వచ్చిపో.

''బూమ్మా!'' అన్నా అనుమానంగా నేను.

ఆ మెందుకో గబుక్కున లోపలికి పోయింది. నాకేం అర్థంకాలేదు. క్షణం సేపట్లో ఓ వ్యక్తి విసురుగ్గా ఎవరో త్రోసినట్లుగా నా కాళ్ల మీద పడిపోయింది. గడప దగ్గర బూమ్మ కొంగు నోట్లో కుక్కుకుని ఏడుస్తూంది. నివ్వెరపోయాను. ఆ హఠాత్పరిణామాన్ని చూచి. కాసంతలోనే తేరుకుని కాళ్ల దగ్గర వ్యక్తిని లేవదీశాను.

'గుర్తుపట్టినావా? లేదా? నూడు. బాగా నూడెవరో'

ఆ వ్యక్తికి పళ్లంతా కాలిపోయిన తరువాత, గాయాలు మానిపోయిన తరువాత..., వచ్చే తెలుపుతో, కళ్ల కింద కాలిపోయిన గుర్తుగా కుడి కన్ను వికారంగా ఉంది. మెడ దగ్గర మడతలు మడతలు. చెవి ఒకటి పూర్తిగా కాలిపోయింది. ఇంకోటి సగం కాలింది. జుట్టు లేనే లేదు. చేతులు కూడా కాలిపోయాయి.

'ఇదీ..., ఈమె.., ఈమె రజియా! రజియ కదూ?' అన్నా న్నేను పోల్చుకునే ప్రయత్నం చేసి చివరికి. నా కాశ్చర్యం..! ఆమె నలా చూచిన 'షాక్!'

'ఆ. అదే. అది రజియానే!'

'ఏమయిం తనకూ?'

'దాన్నే అడుగు! ఊహూ! నాకు తెలియదు! నాకు తెలియం దదే కాదు. దాని ప్రాణం పోకుండా ఎందుకు బతికిందో తెలియదు. ముందు ముందేం చేస్తుందో...'

'బూమ్మా!'

రజియా చిన్నప్పటి నుంచీ అంగత్తే? పాలమీగడ కిలో పసుపు రంగరించితే వచ్చే నునులేత పసిమిఛాయ. ఇంతింత పెద్ద కళ్లు. చక్కని ముక్కు. ఎంత నల్లని జుత్తనీ? పదేళ్లకే పిరుదులు దాటేది జుత్తు. లిప్‌స్టిక్ దానికి మహా యిష్టం. ఎవరన్నా 'నీకేం గావాలని అడిగితే చాలు 'పెదాలుకి పూసుకునే రం గ'నేది. మహామోజు దానికి తన ఎర్రని పెదాలని అద్దంలో చూచుకుని చూచుకుని మురిసియేది.

'ఛ. నేను ముద్దు పెట్టుకున్నానని నన్ను నీవూ ముద్దు పెట్టుకుంటావా? పోకిరిపిల్లా!' అనేవాడిని నేను. దాని దెంతనీ వయసూ? పదేళ్లు.

'ఏం? ఎందుకు పెట్టుకోకూడదూ?'

'ఎందుకంటే నీ పెదాల లిప్‌స్టిక్ నా బుగ్గల కవుతుంది కనుక.'

అది గుర్తుకు వచ్చి న్నేను ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయాను. అప్పటి ఆ పెదాలకీ... ఇప్పటి ఈ పెదాలకీ ఎంత వ్యత్యాసం?

'రజీ! నా బేటీ?' అంటూ దగ్గరకు తీసుకున్నాను. దాన్ని ఓదార్చాల్సిందిపోయి నన్నే ఓదార్చాల్సిన పని పడింది.

'అంతే! మాట్లాడదు. ఎంత చెప్పినా, ఎంత బుజ్జగించినా, నచ్చచెప్పినా... ఊహూ.. మాట్లాడదు!' మాట్లాడక పోవటానికి ఆమె క్కారణం కనిపించలేదు మరి.

'అన్సర్లె గానీ.. ఇంతకీ ఈ కాల్సు లెట్లా జరిగినాయి?'

'ఏమో?'

'ఏమోనా? బూమ్మా నీవేమంటున్నావు? నీకు తెలియదా... ఇంట్లో'

'అది దానింట్లో కాల్చుకుంది.'

'దానింట్లోనా? కాల్చుకుందా? కాలిపోయిందా?'

సంవత్సరం కిందటట... మంచి సంబంధమనీ, బనగానపల్లె నవాబు అంతటి దుడ్డు గల వాళ్లనీ, ఎవరో చెప్తే, ఇంకేం వివరాలు అడక్కుండా కట్నం బాగానే ఇచ్చి పెళ్లిచేశారట. రఫీక్ రజియాలు చాల అన్యోన్యంగా ఉన్నారట నెలా రెండు నెలలు. మరి ఏమయిందో ఏమో.. మూడు నాలుగు నెలల నుంచీ మొదలయిందిట.

మౌనం! ఆహాఁ మౌన మంటే మౌనం గాదుగానీ, మితభాషిత్వం. నేర్చుకుందిట రజియా! ఏదో దిగులు. ఏదో పోగొట్టుకున్నట్లు ఎక్కడికో ఆకాశం కేసి చూస్తూ పిచ్చిగా ఉండసాగిందిట. రంజాన్ పండక్కు పిలుచుకు వచ్చినారట. వాళ్ల అత్తగారినీ, మామగారినీ, అల్లుడినీ అడిగే! పండక్కి వస్తానన్న రఫీక్ రాలేదుట. అలిగేడేమోనుకున్నారట. పండగయిపోయిన తరువాత ఏమయిందో ఏమో మరి ఇంటికి పోయినా సరిగ్గా విచారించే వారే కాదుట. రజియాని వదలిపెట్టినట్లూ ఉంటుంది. అక్క సంసారం చూచినట్లు ఉంటుందని పోయొచ్చిన ఫౌజియా ఆ ఊరి నుంచి రాగానే... అక్క కాపురం అంత సజావుగా నడవటం లేదన్న అనుమానాన్ని వ్యక్తపరిచిందట. 'సర్లె... నేనే పోయి చూసొస్తా'నని అనుకుంటుండగానే... ఎవరో... అల్లుడు గాదు. వియ్యంకు డన్నా అంతకన్నా కాదు. ఎవరో కబురు చేస్తే కంగారు కంగారుగా పోతే ఏముందీ వళ్లంతా కాలిపోయింది. జరిగి కూడా నాల్రోజు లయిందిట. 'ఎలా జరిగింది?' అంటే 'ఏమో మరి. తెల్లవారుజామున లేచింది. పొయ్యి అంటించుతూంది. చీరకొంగు అంటుకుంటున్నట్లుంది. వచ్చి చూచేటప్పటికి కాలిపోయింది' అన్నారుట వాళ్లు అతి తాపీగా. వాళ్లకి అన లింట్లో ఓ వ్యక్తి... అదీ ఇంటి కోడలు కాల్చుకుందే అన్న ఆతృత గానీ, బెదురుగానీ, దిగులుగానీ, సానుభూతిగానీ లేనేలేదట.

'నిజంగా తనే కాల్చుకుందా?' అన్నా న్నేను కథంతా విని.

'ఎట్ల తెలుస్తుంది! తెలిసిన ఈ పిల్ల చెప్పటం లేదు. నేనే కాల్చుకున్నా నంటుంది. పైగా! పోన్లే కాల్చుకుందనుకుంటే. కాల్చుకోడానికి వాడిన గబ్బునూనె సీసా ఎక్క డున్నదక్కడ. జాగ్రత్తగా యెందుకుంటుందీ? ఉంటాదా యాడన్నా!? పక్క నున్న గచ్చులో దీని తాళి పడిపోయింది. అదెట్లా పడుతుందీ? ఇదే కాల్చుకుం దనుకుంటే... ఆడ నీల్లలో పడతా దా... ఆ తాలిబొట్టు. నీవు చెప్పూ?'

'అడగలేదా ఇవన్నీ!? వాళ్ల న్నిలదీసి అడగాల్సింది.'

'ఎవరినీ?'

'ఎవరినో యెందు కడుగుతాం? రఫీక్‌నీ.. వాళ్ల నాన్నని, అత్తనీ

'సర్లె! కాల్తానే దాని అమ్మా నాయ్నకి. చెప్పంపిస్తామనుకోని బద్మాష్ గాళ్లు ఆస్పతాల్ కన్నా తీస్కపోదామని అనుకోని లుచ్చా నాయళ్లని అడిగితే మాత్రం చెప్తారా? పోనీప్పా. మేం బోయేటప్పటికి పిల్ల ఎట్లుందో తెల్సా. మందుల్యా... మాకుల్యా... మంటతో నెప్పితో లబలబ కొట్టుకుంటూంటే అడిగే వాళ్లు ల్యా... యాడనో దూరంగా... కొట్టుకున్నా ఇన్పించని రూములో.... పండ బెట్టినారు. ఔప్పా! కడుపు తరుక్కుయినాది బిడ్డ నట్లా చూచేటప్పటికి. ఎంతయినా కన్న ప్రాణం మాది. తప్పుతుందా? అప్పటి కప్పుడు కర్నూలు కేసు కొస్తిమి. అల్లా దయ చూచినాడు కన్న పిల్ల మళ్లా నచ్చి బతికినాది..." ఆమె చెబుతూ చెబుతూ ఎన్నిసార్లు ఆపుకోలేక ఏడుస్తూ ఏడుస్తూ ఆపివేసిందో... ఆ నలుగయిదు మాటల్నీ...



## అంతా ఉత్తివే !

'తూ ఖిలాడీ.. మై అనాడీ' హీరోల జంట అక్షయ్‌కుమార్, సైఫ్ అలీఖాన్‌ల మధ్య విభేదాలు వచ్చినాయంటూ ఈ మధ్య వార్తలు వచ్చాయి. కాని అవి నిజం కావని చెప్పడానికేమో వారు జంటగా ఒప్పుకున్న రెండూ కొత్త చిత్రాలే! 'కోమత్'లో ఈ జంట సరసన రవీనా టాండన్, మనీషా కోయిరాలా నటిస్తుంటే 'ఆర్జూ'లో మాధురీ దీక్షిత్ వీరికి ఏకైక జంట. డబ్బు ముందు రాగద్వేషాలన్నీ తుడిచిపెట్టుకుపోతాయి కదూ?

— మసూద్ అన్సారి —

నేను ఆలోచిస్తూ రజియానే చూస్తుండిపోయాను కాసేపు.

'పోన్లే గానీ... ఇప్పు డేం చేయా లనుకుంటున్నారూ?'

'ఏం చేస్తాం' అప్పటికి మొన్న రాయబారం చేసినాము. ఎంతయినా మొగుడూ పెళ్లాలు. వదులుతుందా ఆ బంధం! నలగురు పెద్ద మణుసులంబిల్సక పోయి కాళ్ల వేళ్ల బడినాం. 'నీ తాతకు చెప్పుకో పో. మేం దాన్ని రానీం ఇంట్లోకి. కావాలంటే కోర్టుకుపోండి. తలాఖ్ ఇస్తాం. పొండి. తతిమ్మావన్నీ కోర్టులో చూచుకుందాం' అంటా డప్పా ఆ ముసల్నా కొడుకూ... ఆడు అన్నం తింటాడో మరేం తింటాడో.. అడు దీని మామలే...'

'వాళ్ల నాన్న అట్లా మాట్లాడతాంటే రఫీక్...'

'ఆట్లే ఉన్నాడు. బెల్లం కొట్టిన రాయి మాద్రి ఉన్నా డాడనే.'

'అయితే కోర్టుకు పోతమన్నారా?'

'ఆఁ. ఆ మా టన్నాక ఆ కొడుకు ఆ పై కోర్టుకు తనే పాయె! ఆ బాడ్కోవ్ బుడామియా తామని చచ్చిపోయె! అవునా. మళ్లీ ఈ లోపల ఎందుకు వచ్చినారో... ఏం ఎత్తు వేసినారో తెలియదు గానీ... అత్త... అత్త... అంటూ నన్నూ... మామా మామా అంటా ఆయన్నీ పిల్సి యెంత కల్సిపాయెననీ. ఇంగ పెళ్లాని కయితే సెప్పాల్సిన పన్లా. అప్పుడు గా న్నూవు చూసింటె నే నిప్పుడు చెప్పేదంతా విని నేను అబద్ధం చెప్తున్నా ననే వాడివి నువ్వు. అంత దగ్గర్లేరి. స్నానం జేయించె. మలాం బూసే. ఆ కాలు పిసికె. ఒకటా. 'మాఫ్ కర్నా' అనె. రజియాని తీస్కపోతా నంటె... సెప్పొద్దూ మేం గూడ మురిసిపోయి పంపిస్తిమి. దాన్ని అల్లు డెంట!

'మరిప్పు డయితే మళ్లీ గేడాడించటం మొదలుపెట్నారా?'

'ల్యే. నలభయి నాళ్ల దాంక ఉంచుకుంద్రి. సావు కోసం వచ్చి నోళ్లందరికీ శాదానానికి పిల్సకపోయినారని తర్వాత తెల్సె. ఆ దొంగనా కొడుకుల అసలు రూపం బయటపడె! ఇప్పు డది గాదంట.'

'ఇంకేం దంట?'

'ఆ రెండు సెవుల్నీ 'ప్లాస్టిక్ సర్జరీ' చేయించాయలంట. అట్లాంటి వికారిని తన భార్యని చెప్పుకోడానికి శరం వస్తాందంట. ఆ 'సర్జరీ' చేయించి మొదలెట్లున్నాయో అట్ల చేసి పంపించాలంట. లేకపోతే వద్దట."

'వద్దటనా?'

'అంతటితో ఆగినా బాగుండేది. మా ఫౌజియా నిచ్చి పెళ్లి చేయాలట. మొన్న పోయినప్పుడు ఫౌజియానే అడిగినాడట. రజియాతో కూడ్కా అడిగి పిచ్చె!"

'అమ్మ రాస్కెల్?' అన్నా న్నేను. అయినా బూమ్మా! మీరు తప్పు పని చేసినారు. అప్పుడే పోలీసు రిపోర్టు ఇచ్చుండాల్సింది. ఇప్పటికయినా మించిపోయింది లేదు. మూడు చెరువుల నీళ్లు తాగించి జైల్లో...'

'నిజమే. పోలీసు రిపోట్ ఇచ్చుండాల్సింది. దేనికి? ఇస్తే యామౌతాది? ఏద్రైనా రుజా లుండాల్ల గదా? ఏమున్నాయి? మం దగ్గరే ఏమీ లేవు! ఉంటే గింటే ఏమయినా చెప్పాల్సిం దిది. ఇదుగో ఈ మూగసైతాన్ననాల ఏమిడిదీ చెప్పిసాయదు.'

ఆవేశం... అభిమానం... అనురాగం ముప్పిరి గొన్న సన్నివేశ మది. నిజమే. బూమ్మ చెప్పినట్లు రజియా ఇంత జరుగుతున్నా... తీరని అన్యాయం తనకే జరిగినా మాట్లాడటం లేదు. కాల్పుల వల్ల పట్టుకుపోయిన మెడని పూర్తిగా తిప్పలేకపోయినా వీలయినంత తిప్పి... ఆ తరువాత కళ్ల చివరల దాక చూపులని పోనిచ్చి భుజాన్ని రవంత అటువైపుకి వంచి తల్లినే చూస్తూండి పోయింది రజియా! ఆ కళ్లల్లో యే భావమూ ఎంత వెతికినా కనిపించలేదు నాకు మాత్రం.

ఏమయినా ఆ పిల్ల మౌనం నన్ను చాలా ఆశ్చర్యపరుస్తోంది. ఎందుకని అట్లా ఉందో... ఎంతగా బుర్ర బద్దలు గొట్టుకున్నా అర్థం గాలేదు. ఏం జరిగింది? ఎలా కాల్చుకుంది? ఎవరు కాల్చారు? ఎవరైనా కాల్చారా? కాలిస్తే రజియాకు తెలీకుండా కాల్చగలరా? లేక తనే కాల్చుకుందా? ఆత్మహత్యనా? అయితే దాని క్కారణం? కారణం యేదో ఉండాలి కదా? ఏమయ్యుంటుంది. ఏదో బలమైన కారణమే ఉంటుంది. లేకపోతే రజియా అంత మౌనంగా ఉంటుందా?

'రజియా!' అన్నా న్నేను చాల సేపటికి. అప్పు డక్కడ బూమ్మ లేదు: ఫౌజియా లేదు. అప్పుడు రజియా కూడా ఎక్కడో పిచ్చి చూపులు చూస్తూ లేదు.

'ఊఁ!' అం దామె తటుక్కున నా వేపు తిరిగి చూస్తూ.

'నాకు.. నాకు... ముద్దిస్తావా?'

'...ఊఁ' అంటూ చిన్నగా పెదాలను సాగదీసి రవంత నవ్వినట్లుగా కళ్లని చికిలించి చూచి,

మౌనంగా.., మౌనంగానే, చూపుడు వేలి కొనతో తన పెదాల అంచులను తాకి పైకీ కిందికీ తిప్పి.... వేళ్లని వురి తిప్పి అరచేతిని గాల్లోకి ఎగురవేసిది. ఆమె సైగల భావమేమో నా కర్థం అయిపోయింది. తన పెదాలకి లిప్‌స్టిక్ వూసుకుని లేదు అని. అయితే ఆ పిల్లకి చిన్నతనంలో నే నన్న మాటలు ఇంకా గుర్తేన్నమాట!

'ఫరవాలేదు. నా బుగ్గల మీద నీ పెదాల గుర్తులు పడవు.'

'ఛీ!' అంది సిగ్గుపడి రజియా!

'ఏం?'

'నే నివ్వను' అంది ఆఖరికి నోరు విప్పి.

'ఎందుకనో?'

'ఎందుకంటే... నేను చిన్నపిల్లని కాదు కనుక! మీరు పవిత్రులు కనుక! మీకు మలినం అంటరాదు కనుక!''

'రజీ... అమ్మా రజీ!'

'ఏం దాదా? నేం చెప్పింది తప్పా?'

'కాదమ్మా... ముమ్మాటికీ కాదు. కానే కాదులే'' ఆ పిల్ల అంతటి ఉదాత్తమైన భావం వెలిబుచ్చినందుకు సంతోషమో..., అంతసేపు తరువాత మాట్లాడినందుకు ఆశ్చర్యమో... ప్రస్తుత పరిస్థితిని చూచినందుకు దుఃఖమో.., ఏమో ఏ కారణం చేతనోగానీ, నాలోని ఆగని ఉద్వేగం ఎగసిపడే సాగరకెరటంలా బయటపడింది. నా కళ్లు శ్రావణ మేఘా లయిపోయాయి! బాధ పడుతున్న నన్ను చూస్తున్న రజియా కళ్లు కూడా ఓటు కుండలయిపోయాయి.

'దాదా? దాదా!' అంటూ నా దగ్గరగా వచ్చి అరచేతుల్తో అభిమానంగా చొరవగా నా కన్నీళ్లు కారుతున్న బుగ్గలని తుడిచింది. 'ఛ.. ఏడుస్తున్నావా దాదా?... ఏమయిందనీ?' అంది!

ఒకరినొకరం ఓదార్చుకున్నాక ఎంతో సేపటికి అన్నాను.

'రజియా! మరీ, మరెట్లమ్మా? ఏం జేస్తామమ్మా!?'

'ఏంది దాదా? చేసేదీ?'

'అదే నమ్మా.. నీ నమస్య. నంసార నమస్య...'

'చూస్తాండండి. నరైన నమాధానం తప్పక దొరుకుతుంది. పైన 'అల్లా' ఈ ఘోరా లన్నిటిని ఊర్కనే చూస్తూంటా డంటావా? సైతాన్ చేష్టలు ఎన్ని రోజులు సాగుతా యీ? దాదా. భగవద్గీతలో ఏమన్నాడు 'యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి' అనికదూ? అంటే ధర్మచ్యుతి జరిగినప్పుడు దేవుడు వస్తాడని, ఆయన రాకపోయినా స్వయంగా, ఆయన ఇంకో రూపంలో వచ్చి...'' ఆమె ఆ మాట లంటూనే నగం కాలిన తన చెవిని కుడిచేతి వేళ్లతో అలా అలా తాకుతూ, ఆనాటి దృశ్యం గుర్తుకు వచ్చింది గావాల్ను., కళ్లని చంద్ర నిప్పులని చేసింది. ఆమె రజియా లాగు లేదు. రాజీవ నేత్రాల్లో రక్తారుణిమ చిందగా రక్కసి రూపాన్ని నంహరిస్తున్న దుర్గలా గుంది.

'అంటే?' అన్నా న్నేను.

'జమాల్ తెలు ననుకుంటాను' ఆ పిల్ల గొంతు ఖంగ్ మంది.

'ఆఁ! అదే ఆ జమాలే కదా? తెలీకే' 'అన్నా నదేలా వెటకారంగా నవ్వి. వెటకారం 'యెందుకంటే ఆ జమాల్ అలాంటి వాడు గాబట్టి. జమాల్ యువతరం రౌడీ. జమాల్ కుర్రాళ్లలో రౌడీ అయితే జమాల్ నాన్న రసూల్ ఆ డివత్రిలో పేరు మోగిన గూండా. పరమ కసాయి. ఈ జమాల్ ఎక్కడో స్కూలుకి వెడుతున్న రజియాని ఎప్పుడో చూచాడట. మనసు పారేసుకున్నాట్ట. మనసా పాడా? ఒకసారి తన కండబలం చూపించా లనుకున్నట్లున్నాడు. ఆ పిల్లే కావాలన్నాడు. ఏకంగా పెళ్లే చేసుకుంటా నన్నాడు. తండ్రితో చెప్పాడు. పెద్ద రభస చేశాడు అప్పట్లో! కానీ రసూల్ మియా రౌడీయే అయినా, గూండాయే అయినా అతనిలో మానవత్వం ఉంది. తన కొడుకు లాంటి ఆ వారాగాళ్లకు ఇంత అందమైన అమాయక పిల్ల పెళ్లాం కారాదని తలచి ఉన్నట్లుండి రాత్రికి రాత్రే జమాల్‌ని దుబాయికి పంపించాడు. కొన్నేళ్ల తరువాత దుబాయిలో దుడ్లు బాగా సంపాదించుకు వచ్చి ఇప్పుడు ఊర్లోనే ఉన్నాడు జమాల్.

'రఫీక్‌తోనే బాధపడుతూంటె ఇప్పుడు ఈ జమాల్‌ని కూడ...'

'ఆఁ!' అంది నిశ్చయంగా రజియా.

'అంటే?' అన్నా న్నేను. అయితే ఆ పిల్ల అనుకున్నంత అమాయకత్వంలోనూ కనిపించినంత పసిపిల్లగానూ లేదన్నమాట. ఏదో పెద్ద పథకాన్నే వేస్తోందన్నమాట!

'ఏం లేదు. వజ్రాన్ని వజ్రంతోనే కోయాలంట కదా? హింసని హింసతోనే ఎదుర్కోవాలట! ముల్లును ముల్లుతోనే తీసేయాలంట!'

''రజియా!'' ఆ విప్లవ భావాలు ఆ అబల గుండెలో కదలాడుతున్నాయా?

'ఔను చూస్తూండండి. నేను రేపు పొద్దుటూరు పోతాన్నాను.''

పొద్దుటూరా? అక్కడి కెందుకూ?'

'ఎందుకంటె... దుష్ట నంహారం అక్కడ కనుక!'

'... దుష్... దుష్ట నంహారమా?'

'భయపడొద్దు దాదా! పోనీ ఓ పంచేయండి. మీరు కూడా రాకూడదూ.''

'నేనా? అదీ మీరు నిర్ణయించుకున్న ఆ స్పాట్‌లోకా?'

'ఏ జరుగుతుందో చూట్టానికి.'

'రమ్మంటావా?'

'రండి అనే అంటున్నాను. నాకు మీరు పక్క నుంటె కొండంత ధైర్యం!''

'నాకు ధైర్యం చస్తూంటే నీకు ధైర్యం వస్తూందా? ఓ.కే. అలాగే వస్తాను' అన్నా న్నవ్వుతూ.

*** *** ***

నల్లని ముసుగులో ఉంది రజియా. ఆమె ముసుగుని యెంతగా కప్పుకున్నదంటే ఆమె కళ్లు కూడా సరిగ్గా కనిపించటం లేదు బయటికి. పక్క న్నేను. పిలిచిందని అనుసరించానే గానీ, నిజానికి మనసులో ఓ పక్క భయం భయంగానే ఉంది నాకు. ఎక్కడ ఏ గొడవల్లో ఇరుక్కుంటానో ఏమోనని. అక్కడ రఫీక్! ఎలాంటి వాడో, ఎలా ఉంటాడో తెలియదు. అతని బలగ మెంతో.. శక్తి ఎంతో తెలియదు. కానీ, ఆమెకి జరిగిన ఘోరం చూస్తుంటే అత న్నంత తేలిగ్గా తీసిపారేసే రకంగా అనిపించటం లేదు. అలాగే జమాల్. జమాల్‌కి ఎంతో. పెద్ద గత చరిత్ర ఉంది. అతడే అంత చరిత్ర గలవా డనుకుంటే అతని తండ్రి మరింత. స్వయంగా ఇష్టంలేకపోయినా మొహమాటానికి వచ్చిన నేను... రెండు పొటేళ్లు ఢీకొట్టుకుంటూంటె నలిగి చచ్చిన నక్కలా కాను కదా? అనుకున్నా.

'హలో!'

తిరిగి చూచా న్నేను. ఎర్రగా, పుష్టిగా, అందంగా ఉన్న పాతికేళ్ల కుర్రవాడు నిలుచుకోనున్నాడు. చూస్తే ఆ మొఖాన్ని నే నెక్కడా ఎప్పుడూ చూచిన గుర్తులేదు. అందుకే ఆ పిలిచింది నన్ను కాదనుకుని ఒక్కసారి వెనక్కి చూచి... ఇంకో అడుగు ముందుకు వేసి నిలుచున్నాను.

'మిమ్మల్నేనండీ.'

'నన్నా? నేనా? నన్నేనా?' ఏదో భయం. ఏమిటో వణుకు.

'ఆఁ' అతను ఎంత అందంగా నవ్వేడనీ.

'చెప్పండి' అన్నాను. 'నేను మిమ్మల్ని?' అనుమానంగా ఆపేసేను.

'నా పేరు జమాల్!'

'జ.. జమా... జమాల్‌వా?' అన్నా న్నేను. నా అనుమానం నిజమే అయింది. ఏదో జరిగిపోతోంది. ఎందులోనో ఇరుక్కోపోతున్నాను. ఇదెక్కడికి దారి తీస్తుందో.'

'అంత భయపడుతున్నా రెందుకండి?' అన్నాడు జమాల్. ఆ సౌమ్యం, ఆ గౌరవం, ఆ వినయం, మర్యాద చూచాక అనుకున్నాను ఇతన్ని రౌడీ అని ఎవరన్నారో అని? హీరోలా ఉన్నాడు.

'ఏమయిందీ?' అం దప్పుడు రజియా కలుగచేసుకుని.

'అయిపోయింది. తీసేశారు' అన్నాడు జమాల్. 'వెళ్లి కల్సిరా. ఇవ్వాల్సింది ఇచ్చిరా పో!' నూ విన్నున్నది చూచి దాదా తలతిరిగిపోవాల్ల'

'ఏం? నీవు రావా?' ఆమె అంది జమాల్‌తో.

'నే నెందుకూ? ఏం భయమా?'



## నష్టం మాదికాదు కదా !

కొత్తగా పెళ్లై అత్తగారింటికి వెళ్లిన అల్లుడు భార్యతో —

''ఏమిటె మీ ఇంట్లో ఆ నాలుగు ఫాన్లు ఎప్పుడూ అలా తిరుగుతూనే ఉన్నాయి. ఎంత నష్టం?''

''అబ్బే ఆ ఫాన్లు మావి కాదు కదా, మీ రొస్తున్నారని పక్కింటి వాళ్లని అడిగి తెచ్చాం. కాబట్టి మాకేం నష్టం ఉండదు. అంతా వాళ్లకే గదా !''

పి.వి. రమణకుమార్ (చిలకలూరిపేట)

'భయమని కాదూ ధైర్యానికి మరో నపోరుట' అం దామె నన్ను చూచి. అంటే నే నొక నపోర్టుని. అత నింకోటి అన్నమాట. జమాల్ మరో మాట మాట్లాడలేదు. ముం దామె, మధ్య న్నేను, వెనక జమాల్. నందులు గొందులు తిరిగి ఓ ఇంటి ముందు ఆగింది రజియా! ఆ ఇంటి ముందున్న వాకిలికి ఓ గోనె నంచీగుడ్డ పరదాగా వేలాడుతూంది. బయటి తలుపులు వేసి ఉన్నాయి. జమాల్ చొరవగా వెళ్లి తలుపుకున్న గొళ్లాన్ని టకటక లాడించాడు.

'ఆఁ... ఆఁ ఆయా?' లోపల్నించి ఓ గొంతు వినిపించింది.

లోపల్నించి టకటకా మన్న శబ్దం. దూరం నుంచి దగ్గరగా వస్తున్నట్లు బూట్ల నద్దు. ఆహాఁ కాదు అదేదో ఇంకోటి.

'కోన్ హై బాబా?'

భళ్లున తలుపు తెరుచుకుంది. మోకాటి కింది భాగం అవుడు అయిన వ్యక్తి. ఆ మోకాటి భాగాని క్కూడా ఇంత పెద్ద బ్యాండేజి క్లాత్‌తో కట్టిన కట్టు! చంకల్లో నడవటానికి వీలుగా కర్రలు ఉంచుకుని నల్లగా మరీ ఎత్తూ, మరీ పొట్టి కాని వ్యక్తి నిలుచుకోనున్నాడు. ఆ ఇంటి తలుపు తెరచుకోగానే, అంతవరకు వేసుకుని ఉన్న తన పరదాని తీసి వేసింది రజియా!

'ఎవరూ?'

'దాదా! ఇతనే ర..ఫిఖ్!' అంది నన్ను చూసి రజియా.

'అరే... రజియానా... రా!' ఆ గొంతుకలో నాకు ఆప్యాయతనే కనిపించింది. వర్ణించినంత కర్కశత్వంగాని, దానవత్వం గాని లేదు.

'నటన..!' మెల్లిగా అంది రజియా. నేను అనుకుంటున్నది వినవడినట్లుగా.

'క్యా హువా?' అంది అదే విధంగానే నటిస్తూ లేని జాలిని కురిపించుతూ అతని కుంటి కాలిని చూచి! రజియా బాధ కూడా చూపెట్టింది కళ్లల్లో!

'రా... చెబుత రా లోపలికి రా!' అన్నట్లు ఆ ఇద్ద రెవరు?'

'ఈయన మా దాదా! ఇతను. జమాల్. జమాలనీ...'

'క్యా... మై అందర్ ఆనక్తాహూఁ' అన్నాడు జమాల్.

రజియా ధైర్యంగా, నిర్లక్ష్యంగా లోపలికి దూనుకుపోయి చొరవగా అక్క డున్న కుర్చీని తెచ్చింది నా కోసం. ఆమె ఇంకా ఇంకో కుర్చీని తెచ్చి వేసి జమాల్‌ని కూచోబెట్టనే లేదు. లోపల్నించి ఇద్దరు ఆడవాళ్లు బిలబిలా మంటూ వచ్చారు.

'అర్రె.. రజియా! తూ హై క్యా? ఆవ్... ఆవ్... కైసాహై?' అం దామె

'బాన్నాను' అని ఒక్కమాటలో చెప్పేసి... 'నేను చెవికి ప్లాస్టిక్ నర్జరీ చేయించుకుందా మనుకుంటున్నాను' అం దామె - డిక్లేర్ చేస్తూ. అదేదో స్టేట్‌మెంట్ డిక్లేర్ చేసినట్లు లేదు నాకు వార్ డిక్లరేషన్ చేసినట్లుంది! అయినా ఉపోద్ఘాతాలు అవీ లేకుండా నేరుగా నబ్జెక్టులోకి దిగినందుకు ఆమెని చూచి నంతోషించాను.

'రజియా!' అన్నాడు రఫీక్ ఆప్యాయంగా. ఆ ఆప్యాయంలో అనహాయత కూడ ఉన్నట్లుంది.

'అచ్ఛీకబర్... మంచి వార్త' అం దా మునలామె.



## చెప్పిందల్లా చేయడం

ఒక తండ్రి: మా అబ్బాయి నేను చెప్పిందల్లా చేస్తున్నాడు.
పొరుగాయన: ఎలా సాధ్యపడింది?
తండ్రి: నేను వాడికి నీ ఇష్టం వచ్చినట్లు చేసుకోమన్నాను. అంతే వా డిష్టం వచ్చినట్లు చేస్తున్నాడు.

పి.వి. రమణకుమార్ (చిలకలూరిపేట)

---

'లేకిన్! కానీ, ఆపరేషన్ చేయించుకున్నాక నే నీ లంగడాతో కాపురం చేయలేను. కుంటోడితో వెంట వెంట నేను తిరుగుతూంటే నన్ను చూసి లోకం నవ్వుతుంది. పోనీ ఒక పంచేయండి. ఏమత్త. ప్లాస్టిక నర్జరీ చేయించుత వా నీ కొడుక్కి కూడా!'

'రజియా!' కోపంగా కసిరింది ఆమె 'ఏం మాట్లాడుతున్నావే తెలిసే మాట్లాడుతున్నావా నీవూ?'

'చుప్... చుప్‌రహెూ!' అని తర్జనిని చూపించి కళ్లెర్రజేసి గట్టిగా అంది రజియా అతన్ని చూచి. 'హాఁ... నే న్నీకు కావాలంటే నీవు ప్లాస్టిక్ నర్జరీ చేయించుకోవాల. ఏం? నా చెవి పెట్టుడు చెవిలా కాకుండా నిజమైన చెవిలా ఉండాలని పట్టుపట్టి న న్నింటికి పంపించావే? ఇప్పుడూ? ఇప్పుడు నేనూ అంతే. నిజం కాలి మాదిరి ఉండాలి.' గర్జించింది రజియా.

'అరె తూ కోన్ హై బోల్నేవాలీ! నీ వెవత్తివే చెప్పటానికీ?'

''నే నెవరినా! నా చెవి గురించి చెప్పటానికి నీ వెవతిదో ఆ కాలు గురించి చెప్పటానికి నేను అంతే! నేను 'బోల్నేవాలీ'ని కాదు. 'కర్నేవాలీ'ని. ఆఁ నేనే నేనే ఈ జమాల్‌తో చెప్పి నీ కాలు తీయించినాను. నీకు నరైన శిక్ష వేసినాను. నాకు చెవి రాకపోయినా, లేకపోయినా ఫరవాలేదు. కానీ నీకు మాత్రం కాలు రాదు. నీవు కుంటోడివి. జీవితాంతం నీవు చేసిన తప్పుకు. జరిగిన శిక్షను తలచుకుని తలచుకుని... కుంటి కాలుని చూచుకుని చూచుకుని కుమిలి కుమిలి పోవాల! నీ లాంటి బేవార్సగాణ్ణి నమ్ముకున్నందుకు....''

'ఏ మంటున్నావే' రఫీక్ నిప్పులు కక్కుతూ కర్రని పైకెత్తాడు కొట్టటాన్కి.

అర్రె! ఛోడో దించేయ్ ఏఁ? ఆ రెండో కాలు కూడా పోవా లనుందా? అర్రె బేవకూఫ్! దించు. ఆ ఆనరా కూడా లేకపోతే నీవు అన్నలు నడవలేవు. తూ క్యా నంఝే మెరీకూ. న న్నేమనుకుంటున్నావ్ నీవు? ఎవరో నాకు జమాల్‌తో పెళ్లి కాకముందు నించే నంబంధం ఉందని అన్నారని నన్ను... నన్ను మీ రంతా కలిసి కాలుస్తారా? థూ! బద్మాష్! కుత్తే... నేను నే నప్పుడే పోలీసులకి చెప్పవచ్చు. కానీ చెప్పలేదు. ఎందుకూ? నే నప్పుడే పోలీసులకి చెప్పినా నన్ను నమ్మరు. నీవు ఆ పోలీసులని కూడా కొంటావు. డాక్టరునే కొన్నవాడికి పోలీసు లెంత? పైగా నీవు అలా కల్పించావు పరిస్థితులని. అంధుకే నే నూరుకున్నాను ఇన్నాళ్లు! మోకా దొరికింది కనుక ఇప్పుడు చెబుతున్నా చూడు. నా కీ లంగడా వద్దు. న న్నిప్పటికీ కోరుకుంటున్న జమాల్‌ని పెళ్లి చేనుకుంటున్నా.''

'నే న్నీకు తలాఖ్ ఇవ్వను.'

'ఛట్! ఎవడి క్కావాల నీ తలాఖ్? దమ్ముంటే రా. అడ్డుకో ఊహూఁ... నీవు రాలేవు. నీవు కుంటోడివి. తూ లంగడాహై... లంగడా... హహ్హ...'' రజియా నవ్వుతూంది. పిచ్చిగా నవ్వుతూంది. అబలత్వం మీద అధికారం చలాయించే ప్రయత్నాన్ని అణగార్చిన ఆనందంతో నవ్వుతూంది.

'రజియా' అన్నా న్నేను. ఆమె భుజాలు పట్టుకుని. ఆ నవ్వు చూస్తే భయం వేసింది నాకు. ఏమయిపోతుందో ననిపించింది.

'దాదా? ఏం దాదా. నా మీద కోపంగా ఉందా దాదా? నే నిలా ప్రతీకార జ్వాలని ప్రజ్వరిలింప చేసి అందులో ఈ కబోది శలభాన్ని వేసి వికటాట్టహాసం చేస్తున్నానని ఆగ్రహం వస్తుందా దాదా?' నిజం దాదా నన్ను... నన్ను వీళ్లు వీళ్లందరూ కలిసి నాపై కిరోసిన్ పోసి కాల్చారు దాదా? మంటల్లో మార్చేరు దాదా! ఆ మంటలు...ఆ బాధలు.. ఆ భయం... యా అల్లా! యా ఖుదా! ఎంతగా అనుభవించాననీ? వీళ్ల మీద జాలి చూపకూడదు దాదా? వీళ్లు రాక్షనులు! నరరూప రాక్షనులు.'' రాగాలు గారాలు చూపించే కళ్లల్లో అంగారాలు చిందటం చూస్తున్నాను ఈనాడే.

నిజమే. ఆమె ఆవేశం నిజమే. తప్పో ఒప్పో. అది నిర్ణయించవలసింది కాలం. కానీ తనకు చేసిన అన్యాయానికీ ప్రతీకారం తీర్చుకుని... తన నమన్యకు తానే పరిష్కారం ఆలోచించిన ఆమె ధైర్యాన్ని మాత్రం అభినందించకుండ ఉండలేకపోయాను.

తన వైవాహిక జీవితానికి గుచ్చుకున్న ముల్లును ముల్లుతోనే తీసేనుకుంది రజియా!

మా ఇల్లు చక్కబడ్డదని మాబూ చెప్పగానే ఎంతో నంతోషించిన మాట వాస్తవమే అయినా రజియా వైవాహిక జీవితం కూడా చక్కబడుతుందనే నే నెంతో నంతోషించాను మనసులో!! ◆

---

గమనిక: ఇందులోని పాత్రలు...సన్నివేశాలు... నంభాషణలు అన్నీ కల్పితాలు. ఎవరినీ ఉద్దేశించి రాసినవి కావు. ఎక్కడైనా సారూప్యం, సామీప్యం కనిపిస్తే అది కేవలం యాదృచ్ఛికమే!

రచయిత